

మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కట్టడికి చర్యలు: డీఎస్పీ

గుమ్మలక్ష్మీపురం: మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కట్టడికి పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నట్లు పాలకొండ డీఎస్పీ రాంబాబు తెలిపారు. శనివారం ఎల్విన్‌పేట పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించారు. డివిజన్‌లో శాంతి భద్రతల పరిరక్షణకు ఎస్‌ఐలు కృషి చేయాలన్నారు. గంజాయి, సారా వంటివి ఒడిశా నుంచి ఆంధ్రా మీదుగా రవాణా జరగకుండా చూడాలన్నారు. చెక్ పోస్టుల్లో నిఘా పెంచాలని ఆదేశించారు. హైస్కూల్స్, కాలేజ్‌ల్లో మాదక ద్రవ్యాల అనర్థాలపై అవగాహన కల్పించాలని, ఏజెన్సీలో సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఎస్‌ఐ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



రావాడ గెడ్డ వంతెన ఇలా..



కుంగుతున్న జంపరకోటగెడ్డ వంతెన

కూలితే.. అంతే!

- పార్వతీపురం-పాలకొండ రహదారిలో శిథిలావస్థకు చేరిన వంతెనలు
- గత ఐదేళ్లూ కనీస మరమ్మతులు చేపట్టని వైసీపీ ప్రభుత్వం
- ప్రస్తుతం భారీ వాహనాల రాకపోకలతో పొంచి ఉన్న ముప్పు
- ఇప్పటికే తరచూ ప్రమాదాలు.. కుప్పకూలితే తప్పని రవాణా ఇక్కట్లు
- ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని ప్రజల విన్నపం

పాలకొండ

జిల్లాలో పార్వతీపురం-పాలకొండ ప్రధాన రహదారిలో ఉన్న వంతెనలు పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. భారీ వాహనాల రాకపోకలతో అవి ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి ఏర్పడింది. దీంతో వాహన దారులు బిక్కుబిక్కుమంటూ ప్రయాణాలు సాగించాల్సి వస్తోంది. వర్షాలు పడే సమయాల్లో వారి బాధలు రెట్టింపవుతున్నాయి. కాగా పొరపాటున ఆయా వంతెనలు కూలితే.. పార్వతీపురం-పాలకొండ ప్రధాన రహదారిలో ప్రత్యామ్నాయ మార్గం కూడా లేదు. ఈ నేపథ్యంలో ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు తక్షణ చర్యలు తీసుకోవాల్సి ఉంది.

ఇదీ పరిస్థితి..

- జిల్లాలో పాలకొండ-పార్వతీపురం ప్రధాన రహదారిలో నాగావళి నదిపై ఉన్న వంతెనతో పాటు వీరఘట్టం సమీపంలోని ఒట్టిగెడ్డ, పాలకొండ మండల పరిధిలోని రావాడగెడ్డ, జంపరకోట గెడ్డలపై ఉన్న వంతెనలు పూర్తిగా మరమ్మతులకు గురయ్యాయి. భారీ వాహనాల రాకపోకలతో అవి ఊగిసలాడుతున్నాయి. వాస్తవంగా గత వైసీపీ ప్రభుత్వం వాటి నిర్వహణను గాలికొదిలేసింది. ఐదేళ్ల కాలంలో వంతెనల మరమ్మతులకు నిధులు కూడా మంజూరు చేయలేదు.
- బొబ్బిలి సమీపంలోని పారాది వంతెన దెబ్బతినడంతో బొబ్బిలి-పార్వతీపురం మీదుగా ఒడిశా, ఛత్తీస్‌గఢ్, పశ్చిమబెంగాల్‌కు వెళ్లే భారీ వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ఆయా భారీ వాహనాలను జిల్లాలోని పాలకొండ-పార్వతీపురం, పాలకొండ-భామిని మీదుగా ప్రయాణిస్తున్నాయి. అయితే ఆయా రహదారుల్లో ఉన్న వంతెన పరిస్థితి అంతంతమాత్రంగానే ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని వాహనచోదకులు ఆందోళన చెందుతున్నారు.
- నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో 20 టన్నుల నుంచి సుమారు 80 టన్నుల బరువుతో భారీ వాహనాలు ప్రయాణాలు సాగిస్తున్నాయి. అయితే ఆయా వాహనాల డ్రైవర్లు వాటి సామర్థ్యాన్ని గుర్తించడం లేదు. దీంతో రోడ్లతో వంతెనలు కూడా మరింత అధ్వానంగా మారుతున్నాయి. భారీ వర్షాలు కురిసే సమయాల్లో అయితే వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండగా.. వంతెనలు కుప్పకూలే అవకాశం ఉందనే వ్యాఖ్యలు సర్వత్రా వినిపిస్తున్నాయి.
- పాలకొండ-రాజాం ప్రధాన రహదారిలో సంకిలి వద్ద నాగావళి నదిపై సుమారు 30 సంవత్సరాల కింద నిర్మించిన వంతెన పూర్తిగా శిథిలావస్థకు చేరింది.
- వీరఘట్టం మండలంలోని ఒట్టిగెడ్డపై ఉన్న వంతెన, పాలకొండ మండలం పరిధిలో జంపరకోట, రావాడగెడ్డలపై ఉన్న వంతెనల మీదుగా 20టన్నుల వాహనాలు ప్రయాణిస్తే.. ప్రమాదమేనని ఇప్పటికే ఆర్‌అండ్‌బీ అధికారులు నివేదికలు అందించారు.
- జిల్లాలోని పాలకొండ, సీతంపేట, భామిని మండలాల మీదుగా కూడా ఒడిశాకు చెందిన భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఆయా మార్గాల్లో ఉన్న వంతెనల సామర్థ్యం కూడా అంతంతమాత్రమే. ఇప్పటికే భామిని మండలంలో అలికాం-బత్తిలి అంతర్రాష్ట్ర రహదారి పూర్తిగా గుంతలమయంగా మారింది. ఈ దారిలో ఉన్న పలు వంతెనలు కూడా ప్రమాదపుటంచున ఉన్నాయి.

కానరాని హెచ్చరిక బోర్డులు...

ప్రధాన రహదారుల్లో ఉన్న వంతెనల వద్ద ఇప్పటికీ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. దీంతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇటీవల పాలకొండ మండలం రావాడ గెడ్డపై ఉన్న వంతెన రక్షణగోడను ఓ లారీ ఢీకొని గెడ్డలోకి దూసుకుపోయింది. మరో భారీ వాహనం ఈ మార్గంలో వెళ్లే క్రమంలో రావాడగెడ్డపై వంతెన కొంతమేర కుంగింది. రక్షణగోడ కూడా కూలిపోయింది. భారీ ప్రమాదాలు సంభవించకముందే ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.



పాలకొండ-పార్వతీపురం రహదారిలో భారీ వాహనాలు ఇలా..



పాలకొండ-రాజాం రోడ్డులో మంగళాపురం గ్రామం వద్ద వంతెన పరిస్థితి ఇదీ..

ప్రతిపాదనలు పంపించాం..

పాలకొండ-పార్వతీపురం రహదారిలోని జంపరకోట, రావాడగెడ్డల వంతెనల మరమ్మతులకు ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరు కావాల్సి ఉంది. అక్కడి రోడ్డు ఇరుకుగా ఉన్నందున ఆ రెండు వంతెనలను పునర్నిర్మించాల్సి ఉంది.

-రాజు, జేఈ, ఆర్‌అండ్‌బీ, పాలకొండ



హైకోర్టు న్యాయమూర్తులను కలిసిన ఎస్పీ

బెలగాం: రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులను శనివారం ఎస్పీ మాధవ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీకటి మానవేంద్రరాయ్ కుటుంబాన్ని పరామర్శించడానికి వచ్చిన జస్టిస్ టి.రాజశేఖరరావు, జస్టిస్ ఎస్.సుబ్బారెడ్డితో ఎస్పీ కాసేపు మాట్లాడారు. పెండింగ్ కేసులు తగ్గించడానికి న్యాయ, పోలీస్ శాఖలు సమన్వయంతో పని చేయాలని న్యాయమూర్తులు సూచించారు. అంతకు ముందు వారు బెలగాంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

డిప్యూటీ డీఎంహెచ్‌వోగా పద్మావతి

పార్వతీపురం, సెప్టెంబరు28 (ఆంధ్రజ్యోతి): పార్వతీపురం ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్‌వోగా పద్మావతి నియామకమయ్యారు. శనివారం ఆమె బాధ్య తలు స్వీకరించారు. అనంతరం ఐటీడీఏ పీవో అశుతోష్ శ్రీవాస్తవను మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాల్లో పని చేసిన అనుభవం తనకుందని, గిరిజనులకు మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని ఆమె విలేఖర్లకు చెప్పారు. కాగా ఇప్పటివరకు జగన్మోహన్‌రావు ఇన్‌చార్జి డిప్యూటీ డీఎంహెచ్‌గా ఉన్న సంగతి తెలిసిందే.

2న పీఎం జుగా

- పార్వతీపురం ఐటీడీఏలో నిర్వహణకు ఏర్పాట్లు

పార్వతీపురం, సెప్టెంబరు28 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి జనజాతీయ ఉన్నతి గ్రామ అభియాన్ (పీఎం జుగా) కార్యక్రమాన్ని అక్టోబరు 2న నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో ఆయన మాట్లాడుతూ.. జార్ఖండ్ రాష్ట్రం హజారీబాగ్‌లో వచ్చేనెల 2న ప్రధాని మోదీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ఆ రోజు పార్వతీపురం ఐటీడీఏ ప్రాంగణంలో పీఎం జుగా నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పీఎం ఆవాస్ యోజన, ఉజ్వల్ ఉచిత గ్యాస్, ఆయుష్మాన్‌భారత్, ఆధార్‌కార్డుల నమోదు, జలజీవన్‌మిషన్ , పీవీటీజీ గ్రామాల్లో మౌలిక వసతులు, ఇతర కేంద్ర పథకాల పురోగతిని తెలిపే స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రస్థాయి కార్యక్రమానికి మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, నోడల్ అధికారి, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కానున్నారని తెలిపారు. అనంతరం ఆయన పార్వతీపురం ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణాన్ని పరిశీలించారు. పీఎం జుగా రాష్ట్రస్థాయి కార్యక్రమం ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలిచ్చారు. పార్వతీపురం ఐటీడీఏ పీవో అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్‌డీఏ పీడీ వై.సత్యంనాయుడు సహాయ ప్రాజెక్టు ఆఫీసర్ ఎ.మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.



పార్వతీపురం ఐటీడీఏలో వేదికను పరిశీలిస్తున్న కలెక్టర్

అనర్హులని తేలినా..!

- యథేచ్ఛగా పింఛన్ల పంపిణీ

కొమరాడ: కొమరాడ మండలంలో కొందరు అనర్హులని తేలినా సామాజిక పింఛన్లు అందజేస్తున్నారు. యథేచ్ఛగా ప్రతినెలా పంపిణీ చేస్తుండడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాస్తవంగా మండలంలో వివిధ కేటగిరీల్లో 8427 మందికి సామాజిక పింఛన్లు అందజేస్తున్నారు. అందులో డప్పు, చర్మ కళాకారులు, ఒంటరి మహిళ, కల్లు గీత కార్మికులు, మత్స్యకారులు, వితంతువులు ఉన్నారు. కాగా ఈ ఏడాది జూలైలో ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ బృందాలు సామాజిక పింఛన్ల తనిఖీలు చేపట్టాయి. దీనిలో భాగంగా 130 మంది అనర్హులుగా గుర్తించారు. చర్మకారుల్లో 33 మంది, డప్పు కళాకారులల్లో 86 మంది, ఇద్దరు వితంతువులు, ఐదుగురు ఒంటరి మహిళలు, ముగ్గురు మత్స్యకారులు, ఒక కల్లు గీత కార్మికునికి పింఛన్లు అందుకునే అర్హత లేదని తేల్చారు. అయినా నేటికీ వారికి పింఛన్లు అందిస్తుండడంపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని మండలవాసులు కోరుతున్నారు. దీనిపై కొమరాడ ఎంపీడీవో మల్లికార్జునరావును వివరణ కోరగా మండలంలో అనర్హులకు సామాజిక పింఛన్ల పంపిణీ విషయంపై జిల్లా ఉన్నతాధికారుల నుంచి తమకు ఎటువంటి సమాచారం రాలేదని తెలిపారు.

1న జిల్లా స్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికలు


సీతంపేట రూరల్, సెప్టెంబరు 28: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వచ్చే నెల 1న జిల్లా స్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికలు చేయనున్నట్లు సీతంపేట ఐటీడీఏ పీవో సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజున ఉదయం 9గంటలకు గ్రీన్ ఫీల్డ్ మైదానంలో అండర్ 14,17,19 విభాగాల్లో ఎంపికలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలో బాలురు, బాలికలు అర్హులన్నారు.

'చెత్తను తొలగించండి.. ప్రజారోగ్యాన్ని కాపాడండి'

పాలకొండ: స్థానిక నగర పంచాయతీ కార్యాలయం ఎదురుగా డంప్ చేస్తున్న చెత్తను తక్షణమే తొలగించాలని సమీప వీధి వాసులు ప్రజా సంఘాల నాయకులతో కలిసి శనివారం ధర్నా నిర్వహించారు. డంపింగ్‌యార్డును ఏర్పాటు చేసి.. పట్టణంలోని చెత్తాచెదారాలను అక్కడకు తరలించాలని, ప్రజారోగ్యాన్ని కాపాడాలని కార్యాలయం ప్రాంగణంలో నినాదాలు చేశారు. దుర్వాసనను భరించలేకపోతున్నామని, అనారోగ్యం బారిన పడుతున్నామని వారు కమిషనర్ సర్వేశ్వరరావుతో వాగ్వివాదానికి దిగారు. అరకు పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు కొండలరావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు సంతోష్‌కుమార్ అక్కడకు చేరుకొని వీధి వాసులతో చర్చించారు. నాలుగు రోజుల్లో చెత్త సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. దీంతో వారు ఆందోళన విరమించారు. ఈ నిరసనలో సీపీఎం నాయకుడు రమణారావు, కౌన్సిలర్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న వీధి వాసులు



హుకుంపేటకు సిరిమాను చెట్టు

విజయనగరం రూరల్/ డెంకాడ, సెప్టెంబరు 28: జై పైడిమాంబ నినాదాలు.. మేళతాళాలు.. మహిళామణుల కోలాటాలు.. పులివేషాల సందడి నడుమ పైడిమాంబ సిరిమాను చెట్టు ముందుకు సాగింది. పెదతాడివాడలో బయలుదేరినప్పటి నుంచి భక్తులు నీరాజనం పలికారు. జమ్ము జంక్షన్ దాటిన అనంతరం రాత్రి ఏడు గంటల ప్రాంతంలో విజయనగరంలోని దాసన్నపేట ఎఫ్‌సీఐ గోదాం రోడ్డుకు సిరిమాను చెట్టు చేరుకుంది.. ఆపై దాసన్నపేట, నవాబుపేట వాసులు అధిక సంఖ్యలో సిరిమాను చెట్టుకు పసుపు, కుంకుమలు సమర్పించారు. అంబేడ్కర్ కూడలి, ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు, ఎన్‌సీఎస్ రోడ్డు, కన్యకాపరమేశ్వరి ఆలయం, గంట స్తంభం, పార్కుగేటు, సుద్దవీధి మీదుగా రాత్రి 11.30 గంటల ప్రాంతంలో పూజారి వెంకటరావు నివాసం ఉన్న హుకుంపేటకు చేరింది.



ఘోర అపచారం

- తిరుమలలో కల్తీ నెయ్యి చర్యలను ఖండిస్తూ ర్యాలీ

పార్వతీపురం టౌన్, సెప్టెంబరు 28: తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి కలవడం ఘోర అపచారమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని హిందూ చైతన్య వేదిక సభ్యులు అన్నారు. శనివారం సనాతన ధర్మ పరిరక్షణ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తిరుమల లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. సనాతన ధర్మ రక్షణ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హిందూ ధర్మ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ర్యాలీలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


LYCA PRODUCTIONS
OCT. 10
WORLDWIDE RELEASE
SUBASKARAN PRESENTS
SUPERSTAR RAJINIKANTH
వేట్టయన్
ద హంటర్
WRITTEN & DIRECTED BY T. J. GNANAVEL
AN ANIRUDH MUSICAL
DOP SR KATHIR ISC
PRODUCED BY SUBASKARAN
TAMIL TELUGU HINDI KANNADA


people MEDIA FACTORY
CHITRALAYAM
OCT 11TH
IN CINEMAS WORLDWIDE
MACHO STAR GOPICHAND
A SREENU VAITLA FILM
విశ్వం
TG VISHWA PRASAD VENU DONEPUDI
TELUGU


CULT CONCEPTS
From The Director of
మంత్ర మంగళ
'OSHO' THULASIRAM'S
దక్షిణ
OCTOBER 4TH RELEASE
PRODUCER : ASHOK SHINDE


PHOENIX GAGA
JOKER FOLIE A DEUX
THE WORLD IS A STAGE
OCTOBER 2nd
WEDNESDAY RELEASE
FILMED FOR IMAX
WARNER BROS. PICTURES RELEASE THROUGH NVR CINEMA - 9966963111


NANDAMURI TARAKA RAMARAO ARTS
YUVASUDHA ARTS
MASSIVE BLOCKBUSTER
MAN OF MASSES NTR
DEVARA
PART 1
KORATALA SIVA
AN ANIRUDH MUSICAL
IN CINEMAS NOW


BGM STUDIO
దసరా నవరాత్రుల శుభాకాంక్షలతో
ADITYA MUSIC
OCTOBER 3RD
WORLDWIDE RELEASE
IN THEATRES
చిట్టి పొట్టి
Story, Screenplay, Producer & Director
BHASKAR YADAV DASARI
Music SRI VENKAT Editor BALAKRISHNA BOYA DOP MALHARBHAT JOSHI
Choreography KAPIL Stunts STAR MALLI PRO LAXMI NIVAS


BLOCKBUSTER HIT
ASIAN SURESH
2D ENTERTAINMENT
KARTHI ARVIND SWAMI
సత్యం సుందరం
WRITTEN & DIRECTED BY C. PREMKUMAR
PRODUCED BY JYOTIKA SURIYA
Co Produced by Rajsekar Karpoorasundarapandian
IN CINEMAS NOW

సాగనంపారు

- వైసీపీ అస్మదీయ అధికారులకు స్థానభ్రంశం
- జిల్లాకు కొత్తవారు రాక

విజయనగరం(ఆంధ్రజ్యోతి), సెప్టెంబరు 28: జిల్లాలో కీలక అధికారుల మార్పు తంతు జరుగుతోంది. ఈ ప్రక్రియలో అనేకాంశాలను ఉన్నతాధికారులు పరిగణనలోకి తీసుకుంటున్నారు. ప్రధానంగా వైసీపీ ప్రభుత్వంలో నేతల అడుగులకు మడుగులొత్తిన వారిని బదిలీ చేస్తున్నారు. కొత్త వారిని జిల్లాకు తీసుకొస్తున్నారు. అందులో భాగంగానే విజయనగరం ఆర్డీవోగా దాట్ల కీర్తిని నియ మించారని తెలుస్తోంది. వాస్తవానికి వైసీపీ హయాంలోనే ఆమె జిల్లాకు రావాల్సి ఉంది. అప్పట్లో మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఈమె రాకను అడ్డుకున్నారనే ప్రచారం జోరుగా సాగింది. బీసీ సంక్షేమ శాఖ అధికారిగా పనిచేసిన కీర్తి గ్రూప్-1 ద్వారా ఆర్డీవోగా ఎంపికయ్యారు. తొలిసారి పోస్టింగ్ ఇక్కడే పొందారు. అయితే మాజీ మంత్రి కీర్తి ఇక్కడకు రాకుండా రాష్ట్రస్థాయిలో పైరవీలు చేసి వీఎంఆర్‌డీఏ లో కార్యదర్శిగా నియమించారు. ఇదిలా ఉండగా ఎన్నికల ముందు జిల్లాలో ముగ్గురు ఆర్డీవోలకూ బదిలీ జరగ్గా మిగతా ఇద్దరూ రిలీవ్ అయ్యారు కానీ అప్పటి జిల్లా మంత్రి పరపతిని వినియోగించుకొని సూర్యకళ కదలలేదన్న ఆరోపణ ఉంది. ఇప్పుడు ఆమె స్థానంలో దాట్ల కీర్తిని నియమించారు. గత ప్రభుత్వంలో తమ మనుషులనే అధికారులుగా తెచ్చుకునేందుకు ఎంతవరకైనా వెళ్లేందుకు ప్రయత్నించేవారు. జడ్పీ విభాగంలో పనిచేసిన ఒక అధికారి గత వైసీపీ ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహక రించారు. అతన్ని కూడా ఈ బదిలీల్లో పొరుగు జిల్లాకు బదిలీ చేశారు. వైసీపీ నేతలకు ఎన్నో పనులు ఈజీగా చేసిపెట్టిన రెవెన్యూ విభాగంలోని జిల్లా అధికారి నేటికీ కొనసాగడం పై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఆమె ఎవరి ఫోన్‌కూ స్పందించరన్న ఆరోపణ ఉంది. ఇటీవల ఓ ఎమ్మెల్యే ఫోన్‌కు కూడా ఆన్సర్ చేయకపోవడంతో ఆయన కలెక్టర్‌తో మాట్లాడారని సమాచారం.



దినసరి కార్మికులకు కనీస వేతనం పెంపు

కలెక్టరేట్: ప్రభుత్వ శాఖల నియంత్రణలో, పాక్షిక ప్రభుత్వ నియంత్రణలో పనిచేసే ఎన్ఎంఆర్ డైలీ వేజెస్ కార్మికులకు వేతనాలను పెంచుతూ జిల్లా కలెక్టర్ అంబేడ్కర్ నిర్ణయం తీసుకున్నారు. పెంచిన ఈ వేతనాలు జూలై 1 నుంచి వచ్చే ఏడాది జూన్ 30 వరకూ అమలవుతాయని తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ చాంబర్‌లో జిల్లాస్థాయి వేతనాల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కమిటీలో గత ఏడాది ధరలను పరిశీలించి ఈ ఏడాది అంతకన్నా 10.12 శాతాన్ని పెంచుతూ కమిటీ నిర్ణయం తీసుకుంది. అన్‌స్కిల్డ్ వారికి రూరల్‌లో రూ.465, అర్బన్‌లో రూ.485గా నిర్ణయించారు. సెమీ స్కిల్డ్ వారికి రూరల్‌లో రూ.560, అర్బన్‌లో రూ.590, స్కిల్డ్ కార్మికులకు రూరల్‌లో రూ.680, అర్బన్‌లో రూ.700, హెలీ స్కిల్డ్ వారికి రూరల్‌లో రూ.850, అర్బన్‌లో రూ.910గా నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సీపీవో బాలాజీ, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ సుబ్రహ్మణ్యం, అధికారులు తదితరులున్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ అంబేడ్కర్

సైనిక పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



1967- 74 బ్యాచ్ కోరుకొండ సైనిక పాఠశాల పూర్వ విద్యార్థులు

విజయనగరం టౌన్: జిల్లాలోని కోరుకొండ సైనిక పాఠశాలలో 1967- 74 బ్యాచ్ పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. తాము విద్యనభ్యసించిన పాఠశాలలో 50 ఏళ్ల అనంతరం కుటుంబ సభ్యులతో విచ్చేసిన పూర్వ విద్యార్థులు తమ బాల్య జీవితాన్ని గుర్తు చేసుకుని ఆనంద పరవశంలో తేలియాడారు. 50 ఏళ్లలో పాఠశాలలో జరిగిన అభివృద్ధిని, నిర్వహిస్తున్న కార్యక్రమాలను అక్కడ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వార్ మెమోరియల్, వింగ్ కమాండర్ ఎన్‌కె రావు విగ్రహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. అలాగే ప్రస్తుత విద్యార్థులతో డాక్టర్ పీవీజీ రాజు ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ కోరుకొండ సైనిక పాఠశాల విద్యార్థులు క్రమశిక్షణ, ధైర్య సాహసాలకు మారుపేరుగా నిలుస్తారని అన్నారు. తమ బ్యాచ్‌లో 15 మంది సాయిధ దళాల్లో ఉన్నత అధికారులుగా విధులు నిర్వహించామని తెలిపారు. అంతేగాకుండా వైద్యులు, ఐఏఎస్, ఐఆర్‌ఎస్, ఎన్నో విభాగాల్లో ఉన్నత స్థానాల్లో విధులు నిర్వహించి, పదవీ విరమణ చేశామన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్, కల్నల్ ఎస్ఎస్ శాస్త్రిని పూర్వ విద్యార్థులు సత్కరించారు. విశ్రాంత కల్నల్ కె.ఎస్.రాజు తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రోలింగ్ ట్రోఫీ, నగదు బహుమతిని పాఠశాలకు అందించారు. అనంతరం పూర్వ, ప్రస్తుత విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు, పాఠశాల అధికారులు సంపక్తి భోజనాలు చేశారు.

న్యూయార్క్‌లో పారిశ్రామిక వేత్తలతో మంత్రి కొండపల్లి భేటి

విజయనగరం (ఆంధ్రజ్యోతి): న్యూయార్క్‌లో వివిధ రంగాల ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలతో రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమావేశమయ్యారు. ఇందుకు సంబంధించి మంత్రి కార్యాలయం నుంచి ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సాధించాల్సిన ఆర్థిక ప్రగతి , కృత్రిమ మేధా యూనివర్శిటీ ఏర్పాటు ద్వారా కలిగే ప్రయోజనాలు, సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల కోసం మాస్టర్ కార్డు కేంద్రం ద్వారా సాధిస్తున్న ఆర్థిక ప్రగతిని ప్రధానంగా చర్చించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో మాంస ఎగుమతి ఆధారిత కేంద్రాన్ని ఏర్పాటుచేసేందుకు అప్‌సైడ్ ఫుడ్స్ కంపెనీ ప్రతినిధి ఉమా ఓలేటి సంసిద్ధతను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో దూర దృష్టి గల నాయుకుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేయనున్న కృత్రిమ మేధ పంక్షనల్ యూనివర్సిటీ గురించి చర్చించినట్లు తెలిపారు. దీని ద్వారా డిజిటల్ ఉద్యోగాలు పొందటం, బెంచ్‌మార్క్ డేటా సెట్‌లను నిర్మించటం సాధ్యమవుతుందన్నారు.



విదేశీ వాణిజ్యవేత్తతో మంత్రి కొండపల్లి

హిందూ సంస్థల ర్యాలీ

బొబ్బిలి: తిరుమల లడ్డూను అపవిత్రం చేసిన ఘటనను నిరసిస్తూ పట్టణానికి చెందిన హిందూ సంస్థల ప్రతినిధులు శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక కంచర వీధి కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి పట్టణంలోని ప్రధానవీధుల మీదుగా వేణుగోపాలస్వామి ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం తహసీల్దార్ మల్లపురెడ్డి శ్రీనుకు మెమొరాండం అందజేశారు. ఈసందర్భంగా హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు పువ్వల శ్రీనివాసరావు, సుంకరి సాయిరమేష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో టీటీడీ దేవస్థానాన్ని పూర్తిగా భ్రష్టుపట్టించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో హిందూ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



తహసీల్దార్ శ్రీనుకు మెమోరాండం అందజేస్తున్న దృశ్యం

సమయపాలన పాటించండి

బాడంగి: అంగన్‌వాడీ కార్యకర్తలు విధిగా సమయపాలన పాటించాలని ఐసీడీఎస్ పీవో రాజ్యలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని రామచంద్రాపురం సెక్టార్-2లో గల అంగన్‌వాడీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్ సమయానికి తెరిచి ఉంచాలని, తప్పక సమయపాలన పాటించాలన్నారు. అలాగే గర్భిణులు, బాలింతలకు ఇచ్చే పౌష్టికాహారాన్ని వారికి మంజూరు చేసిన మెనూ అందించాలన్నారు. ఎటువంటి అవకతవకలకు పాల్పడినా శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. కేంద్రాలను శుభ్రంగా ఉంచాలని, ఆటపాటల ద్వారా పిల్లలకు బోధన చేయాలన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన మెనూకు రికార్డులు సక్రమంగా ఉండాలని, తేడాలు ఉంటే అటువంటి కార్యకర్తలపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగమణి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్లు వినియోగించుకోవాలి

రేగిడి: చెత్తసంపద యూనిట్లు(ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్లు)తో సంపూర్ణ పారశుధ్యంతోపాటు, సేంద్రియ ఎరువు తయరీకి దోహదపడుతుందని వీటిని పంచాయతీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల స్వచ్ఛభారత్ కో ఆర్డినేటర్ పద్మ పేర్కొన్నారు. పనసలవలసలో స్వచ్ఛతా హీసేవలో చెత్తసంపద యునిట్లు ప్రయోజనం, వీటి వినియోగంపై ప్రజలకు వివరించారు.

రామాయణంపై సదస్సు



మాట్లాడుతున్న స్వామి పరిపూర్ణానంద

రింగురోడ్డు: వాల్మీకి రామాయణంపై, శ్రీరామాయణ శంకరావం పేరుతో రామణారాయణంలో జరగుతున్న మహా సదస్సు రెండో రోజు వేదపండితుల సామ, వేదోచ్ఛరణ, జ్యోతి ప్రజ్వలనతో వైభోపే పేతంగా ప్రారంభమైంది. రామాయాణంలోని ధర్మం, విలువలు, యజ్ఞాలు, రామరాజ్యంలో సీతారాములు గురించి ఆసక్తికర అంశాలను ఆధర్వ వేదవిద్వాంసులు గుదిమెళ్ల మురళీ కృష్ణామాచార్యులు, కృష్ణమూర్తి, వెంకట సోమయాజులు వివరించారు. అనంతరం స్వామి పరిపూర్ణానంద అనుగ్రహ భాషణం చేశారు.

టీసీలు ఇవ్వండి

- సీబీఎం హైస్కూల్ హెచ్‌ఎంను కోరిన తల్లిదండ్రులు

బొబ్బిలి, సెప్టెంబరు 28: బొబ్బిలి పట్టణంలో చారిత్రాత్మకమైన సీబీఎం బాలికల ఉన్నతపాఠశాల వివాదం రోజుకో మలుపు తిరుగుతోంది. పాతబొబ్బిలి గ్రామానికి చెందిన ఆరుగురు విద్యార్థినులకు చెందిన తల్లిదండ్రులు శనివారం పాఠశాలకు వచ్చి తమ పిల్లలకు టీసీలు ఇవ్వాలని కోరారు. టీసీల కోసం సోమవారం రావాలని హెచ్‌ఎం సునేత్రి వారికి తెలిపారు. ఈ విషయాన్ని డిప్యూటీ డీఈవోకు ఇతర అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారు కూడా విద్యార్థులకు టీసీలు ఇచ్చేయాలని హుకుం జారీ చేశారు. పాఠశాలలో గుమస్తా ఎవరూ లేరని, అంగన్వాడీకి సంబంధించిన ప్రభుత్వ కార్యక్రమం జరుగుతోందని, సోమవారం ఇస్తామని హెచ్‌ఎం తెలిపారు.

విద్యార్థులు టీసీలు అడగడం నిజమే

విద్యార్థులు టీసీలు అడగడం నిజమే. సిబ్బంది ఎవరూ లేనందున సోమవారం ఇస్తామని చెప్పాను. పాఠశాలను మూసివేయాలని స్కూలు మేనేజ్‌మెంట్ డీఈవోకు లేఖ రాసింది. పాఠశాలను ఖాళీ చేయాలని ఆదేశిస్తున్నారు. నన్ను విజయనగరం డెప్యుటేషన్‌పై వెళ్లాలని ఆదేశించారు. నేను అలా డెప్యుటేషన్‌పై వెళితే వేసవి సెలవులకు ముందు నేనెక్కడ రీజాయిన్ కావాలో అని అయోమయంలో పడ్డాను. డెప్యుటేషన్ కాకుండా పూర్తిస్థాయిలో నన్ను బదిలీ చేయాలి.

-సునేత్రి, ఇన్‌చార్జి హెచ్‌ఎం, సీబీఎం హైస్కూలు, బొబ్బిలి

మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ర్యాలీ

దాసన్నపేట: మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా భగత్‌సింగ్ ఫెస్ట్ పేరుతో వేలాది మందితో నగరంలో వేలాది మందితో ఎస్ఎఫ్ఐ విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి గురజాడ కళాభారతి వరకు కొనసాగింది. అనంతరం భగత్‌సింగ్, గాంధీ చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామ్మోహన్, కేంద్ర కమిటీ సభ్యురాలు పావని, ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు వెంకటేష్, దివాకర్, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



సంఘీభావం ప్రకటిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రతి ఇంటికీ సౌర విద్యుత్: జేసీ

కలెక్టరేట్: ప్రతి ఇంట్లో సౌర విద్యుత్ వినియోగించుకునే విధంగా వినియోగదారులను చైతన్య పరచాలని జేసీ సేతుమాధవన్ కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం సూర్యఘర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పథకం అమలుపై జేసీ చాంబర్‌లో ఆయా శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకూ 207 దరఖాస్తులు రాగా, 175 ఇళ్లకు ఏర్పాటు చేశామని ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ లక్ష్మణరావు తెలిపారు. సమావేశంలో జడ్పీ సీఈవో సత్యనారాయణ, డీపీవో శ్రీధర్ రాజాలు ఉన్నారు

నేడు జిల్లాకు శాప్ ఎండీ

కలెక్టరేట్: రాష్ట్ర క్రీడా సాధికార సంస్థ ఎండీ గిరీశ పీఎస్ ఆదివారం జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. ఉదయం 12 గంటలకు జిల్లా కేంద్రం చేరుకుని విజ్జి స్టేడియం వద్ద శాప్ క్రీడా మైదానన్ని పరిశీలిస్తారని పేర్కొన్నారు.

అన్న క్యాంటీన్ ఏర్పాటుకు చర్యలు

రింగురోడ్డు: నగరంలో త్వరలో మరో అన్నక్యాంటీన్ ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నామని నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య అన్నారు. శనివారం ఘోషాసుపత్రి వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న అన్నక్యాంటీన్ ప్రోగ్రస్‌పై ఇంజినీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. ఎం.ఈ కె. శ్రీనివాసరావు, డి.ఈ రామసుబ్బారావు పాల్గొన్నారు.

హౌసింగ్ పీడీగా కూర్మినాయుడు

కలెక్టరేట్: జిల్లా గృహ నిర్మాణ ప్రాజెక్టు డైరక్టరుగా పొన్నాడ కూర్మినాయుడు బాధ్యతలు స్వీకరించారు. కోనసీమ జిల్లా పీడీగా పని చేస్తూ బదిలీపై ఇక్కడ వచ్చారు.

పది విద్యార్థులకు సామర్థ్య పరీక్ష

శృంగవరపుకోట రూరల్: మండలంలోని ధర్మవరం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులకు శనివారం మండల విద్యాశాఖాధికారి నరసింగరావు ఆధ్వర్యంలో సామర్థ్య పరీక్ష నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో నవయుగకవి చక్రవర్తి గుర్రం జాషువా జయంతి వేడుకలను నిర్వహించారు. హెచ్‌ఎం ఉమామహేశ్వరరావు తదితరులున్నారు.

హిందీ నేర్చుకోవాలి

రాజాం రూరల్: ప్రతిఒక్కరూ విధిగా హిందీ నేర్చుకోవాలన గురవాం కెజీబీవీ ప్రిన్సిపాల్ సావిత్రి స్పష్టం చేశారు. హిందీ పక్షోత్సవాల ముగింపు సందర్భంగా పాఠశాలలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రాజాం ప్రాంతంలో హిందీ భాషాభివృద్ధికి హిందీ ప్రచారక్ కె.మధుసూదనరావు చేస్తున్న కృషిని ఆమె అభినందించారు. నియోజకవర్గ పరిధిలోని హింది ఉపాధ్యాయులు, ప్రచారక్‌లు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణపై దృష్టి పెట్టాలి

రాజాం రూరల్: నేరాల నియంత్రణపై దృష్టి కేంద్రీకరించాలని చీపురుపల్లి డీఎస్పీ ఎస్.రాఘవులు స్పష్టం చేశారు. రాజాం సర్కిల్ కార్యాలయాన్ని ఆయన శనివారం సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. టౌన్, రూరల్ సీఐలతో పలు అంశాలపై చర్చించారు. రాజాంలో ట్రాఫిక్ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.

రాజాం రోడ్డు విస్తరణకు సహకరించాలి

రాజాం: రాజాం- పాలకొండ, రాజాం-చీపురుపల్లి రోడ్డు విస్తరణకు వ్యాపారవర్గాలు, ప్రజలు సహకారం అందించాలని రాజాం మున్సిపాలిటీ కమిషనర్ రామప్పలనాయుడు కోరారు. పట్టణంలో ఒకప్రైవేటు కల్యాణమండపంలో శనివారం మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన మెయిన్‌రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇంటి యాజమానులు, వ్యాపారస్థులతో సమీక్షాసమావేశం నిర్వహించి మాట్లాడారు.

కళాశాలను సాయంత్రం 5 వరకు నిర్వహించాలి

కొత్తవలస: కొత్తవలస ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థుల తల్లితండ్రులతో శనివారం ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ కృష్ణా రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశానికి జిల్లా వృత్తి విద్యాధికారి బీమశంకరరావు హాజరై పలు సలహాలు, సూచనలను అందించారు. కళాశాల పనివేళలను ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించాలని, వెనుకబడిన తరగతికి చెందిన విద్యార్థులకు కొత్తవలసలో వసతిగృహం సదుపాయం కల్పించాలని తీర్మానించారు. తరగతి గదుల్లోకి మొబైల్ ఫోన్‌లను తీసుకురావడాన్ని నిషేధించాలన్నారు. విద్యార్థుల కోసం తల్లిదండ్రులు ఇంటి వద్ద ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధ్యాపకులు తెలిపారు.

రైతులకు ఉపయోగపడే పనులు గుర్తించాలి

రాజాం: ఉపాధిహామీ పనులు గుర్తించేటప్పుడు రైతులకు ఉపయోగపడే విధంగా ఉండేలా చూడాలని ఎంపీడీవో వి.శ్రీనివాసరావు. ఏపీడీ ఎం.శ్రీనివాసరావు ఆదేశించారు. శనివారం గడిముడిదాం గ్రామంలో ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పనుల్లో ఫారంపాండ్స్, మొక్కలు నాటే కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో సాయిరాం, నాలుగు మండలాల టెక్నికల్ అసిస్టెంట్లు, ఏపీవోలు పాల్గొన్నారు.

తిరుమల లడ్డూపై దుష్ప్రచారం

బొబ్బిలి: తిరుమల లడ్డూ ప్రసాదంపై సీఎం చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకటచినఅప్పలనాయుడు ఆధ్వర్యంలో శనివారం వైసీపీ నాయకులు నిరసన చేపట్టారు. స్థానిక స్వామివారి వీధిలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం చంద్రబాబు లక్ష్యంగా పెద్ద ఎత్తున విమర్శలు చేశారు. తొలుత 101 కొబ్బరికాయలు కొట్టి జై గోవిందా అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సావు వెంకటమురళీకృష్ణారావు, చోడిగంజి రమేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.ఎస్.కోట దేవి మాత ఆలయంలో వైసీపీ పూజలు

శృంగవరపుకోట: తిరుపతి లడ్డ వివాదంనకు నిరసనగా శనివారం శృంగవరపుకోట శ్రీదేవి మాత ఆలయం, గాయత్రి ఆలయంలోని శ్రీవెంకటేశ్వర స్వామికి పూజలు చేసారు. మాజీ శాసన సభ్యుడు కడుబండి శ్రీనివాసరావు, నాయకులు వేచలపు వెంకట చినరాము నాయుడు, వాకడ రాంబాబు, నెక్కల నాయుడు బాబు తదితరులు కార్యకర్తలతో కలపి ఈ పూజలు నిర్వహించారు. కూటమి ప్రభుత్వ తీరును విమర్శించారు.

జాషువా నేటి తరానికి ఆదర్శం

రామభద్రపురం: మహాకవి గుర్రం జాషువా నేటి తరానికి ఆదర్శనీయుడని నాయుడువలస సర్పంచ్ నిడగంటి లక్ష్మి అన్నారు. శనివారం నాయుడువలస పాఠశాలలో హెచ్‌ఎం జేసీ రాజు ఆధ్వర్యంలో నవయుగ కవి చక్రవర్తి జామవా జయంతిని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ● **బొబ్బిలి రూరల్:** అలజంగి సీబీఎం పాఠశాలలో హెచ్‌ఎం కె.కృష్ణదాస్ ఆధ్వర్యంలో శనివారం గుర్రం జాషువా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ● **రాజాం రూరల్:** కలమే ఆయుధంగా అనేక రచనలు చేసిన మహనీయుడు గుర్రం జాషువా అని బహుజన సమాజ్‌వాద్ పార్టీ నాయకులు అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జామవా జయంతిని నిర్వ హించారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. బొత్స బుద్ధుడు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



రామభద్రపురంలో..



బొబ్బిలి రూరల్: అలజంగిలో

గంజాయితో యువకుల అరెస్టు

కొత్తవలస: సూట్ కేస్‌లో గంజాయిని తరలిస్తున్న ఇద్దరు ఇద్దరు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. కొత్తవలస సీఐ షణ్ముఖరావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. కేరళ రాష్ట్రానికి చెందిన విను మోహన్(32), ప్రసన్న జైన్ ఐశ్వర్య(23) అరుకు నుంచి విశాఖపట్టణం వెళ్తున్న బస్సులో ప్రయాణికుల మాదిరాగానే 9 కేజీల 700 గ్రాముల గంజాయిని సూట్ కేసులో పెట్టుకుని ప్రయాణిస్తున్నారు. కొత్తవలస సీఐ షణ్ముఖరావుకు వచ్చిన కచ్చితమైన సమాచారం ప్రకారం శనివారం కొత్తవలస ఆర్టీసీ కాంప్లెక్సు వద్ద బస్సును ఆపి తనఖీ చేయగా ఈ ఇద్దరు యువకులు పట్టుబడ్డారు. విశాఖపట్టణం రైల్వే స్టేషన్ వద్ద బస్సు దిగి రైలులో కేరళ వెళ్లడానికి ప్రణాళిక వేసుకున్నట్టు తెలిపారు. ఇద్దరు వ్యలక్షులను అరెస్టు చేసి, గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. కేసు నమోదు దర్యాప్తులో ఉందన్నారు.



గంజాయిని పరిశీలన చేస్తున్న సీఐ

● **శృంగవరపుకోట:** శృంగవరపుకోట మండలం బొడ్డవర చెక్ పోస్టు వద్ద పోలీసులు రెండుకేజీల గంజాయితో ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నారు. శనివారం మధ్యాహ్నం 2గంటల సమయంలో ఎస్.ఐ ఎస్.భాస్కరరావు సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేస్తున్నారు. ఓ వాహనంపై అరుకు నుంచి వస్తున్న తమిళనాడు రాష్ట్రానికి చెందిన శశికుమార్, మణికందన్‌ను ప ట్టుకుని తనిఖీ చేయడంతో రెండు కేజీల గంజాయి బయటపడింది. సీఐ వీఎస్ మూర్తి కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు.



నిందితులతో ఎస్.కోట పోలీస్‌లు

కేంద్రప్రభుత్వ ఉద్యోగిపై లైంగిక వేధింపుల ఆరోపణ

- దేహశుద్ధి చేసిన బాధితురాలి బంధువులు

బొబ్బిలి, సెప్టెంబరు 28: ఓ కేంద్ర ప్రభుత్వ ఉన్నతోద్యోగి లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్టు ఆరోపణ రావడంతో బాధితుల బంధువులు దేహశుద్ధి చేశారు. ఈ ఘటన బొబ్బిలిలో చోటు చేసుకుంది. పట్టణంలోని ఓ కాలనీలో కేంద్రప్రభుత్వ అధికారి తన కింద పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను లైంగికంగా వేధిస్తున్నాడు. కాలనీలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని అనధికార కార్యాలయంగా ఏర్పాటు చేసుకుని కిందిస్థాయి మహిళా ఉద్యోగులను అక్కడకు రప్పించి అసభ్యకర రీతిలో వ్యవహరిస్తున్నాడు. ఈ అధికారి వ్యవహారాన్ని ఓ బాధితురాలు తమ కుటుంబసభ్యులకు తెలియజేయడంతో వారు శనివారం సదరు అధికారి ఇంటికి చేరుకున్నారు. ఆగ్రహంతో అతనిపై విరుచుకుపడ్డారు. దేహశుద్ధి చేసి తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. సాటి ఉద్యోగులను కుటుంబసభ్యుల మాదిరిగా, మర్యాదపూర్వకంగా వ్యవహరించకుండా అనైతికంగా వ్యవహరిస్తే చట్టానికి అప్పగిస్తామన్నారు. అయితే ఈ అంశంపై ఎటువంటి ఫిర్యాదు పోలీసులకు అందలేదు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

జామి: మండలంలోని శాసనపల్లి గ్రామం సమీపంలో ఉన్న సోమయాజుల పాలెం ఏటినుంచి తరలుతున్న ఇసుక ట్రాక్టర్‌ను స్థానికులు అడ్డుకుని పోలీసులకు శనివారం అప్పగించారు. సాధారణ ప్రజలకు అందుబాటులో లేని ఇసుక దొంగలకు బాగా దొరుకుతుందని అందుకే వీటిని పట్టుకున్నామని గ్రామ యువకులు తెలిపారు. అనంతరం జామి పోలీసులు వచ్చి ట్రాక్టర్‌ను స్టేషన్‌కు తరలించారు.

బెల్లం ఊట ధ్వంసం

వంగర: రాజులగుమ్మడలో నాగావళి నదీ సమీపంలో నాటు సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 1500 లీటర్ల బెల్లం ఊటలను పోలీసులు ధ్వంసం చేశారు. శనివారం గ్రామంలో సారా తయారు చేస్తున్నట్టు గ్రామస్థులనుంచి వచ్చిన సమాచారం మేరకు ఎస్సై శంకర్ తనసిబ్బందితో దాడులు నిర్వహించారు. నాగావళి నది ఒడ్డున 8 డ్రమ్ముల్లో ఉన్న బెల్లం ఊటలు ధ్వంసం చేశారు. అయితే ఈ ఘటనలో నిందితులెవరూ దొరకలేదు.

యువకుడిపై పోక్సో కేసు

శృంగవరపుకోట: బాలికపై అత్యాచార కేసులో ఎస్.కోటకు చెందిన యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. అత్యాచారం చేసినట్లు బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈనెల 24న పోక్సో కేసు నమోదు చేసినట్టు సీఐ వీఎస్ మూర్తి తెలిపారు. ఈ ఘటనలో నిందితుడిని డీఎస్పీ వీరమార్ శనివారం అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

రాజాం: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చీపురుపల్లి డీఎస్పీ ఎస్.రాఘవులు సూచించారు. ఈ మేరకు పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో సీఐ ఉపేంద్రతో కలిసి శనివారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మత్తు పదార్థాలు, ట్రాఫిక్ నిబంధనలు, క్రిమినల్ చట్టాలు, ఈవ్ టీజింగ్ తదితర వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రేగిడి: యువత, పెద్దలు డ్రగ్స్, ఆల్కహాల్ తదితర మత్తుపానియాలకు దూరందా ఉండాలని రాజాం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర పేర్కొన్నారు. మండలంలో లచ్చరాయపురంలో శనివారం సంకల్పం పేరుతో డ్రగ్స్ నియంత్రణ, రహదారి భద్రతపై చైతన్య సమావేశం నిర్వహించారు. రేగిడి ఎస్ఐ నీలావతి, లచ్చారాయపురం గ్రామపెద్దలు, ప్రజలు ఉన్నారు. ●యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, రహదారి భద్రత నిబంధనలు పాటించాలని స్థానిక ఎస్ఐ నీలావతి పేర్కొన్నారు. మండలంలో ఉంగరాడ గ్రామంలో శనివారం సంకల్పం పేరుతో డ్రగ్స్, మద్యం నియంత్రణ, రహదారి భద్రతపై చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఏఎస్ఐ రాజారావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రతిభ సాధించిన విద్యార్థులకు బహుమతులు

రేగిడి: స్వర్ణాంధ్ర 2047లో బాగంగా వచ్చే ఐదేళ్లలో విద్యారంగంలో తీసుకోవాల్సిన సంస్కరణలపై శనివారం మండలస్థాయి డిబేటింగ్, ఈజీరైటింగ్‌పై లింగాలవలస హైస్కూల్‌లో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈపోటీలను ఎంఈవో వరప్రసాదరావు, బి ఎరకయ్య పర్యవేక్షించారు. విజేతలుగా నిలిచిన లింగాలవలస, ఏవీపురం హైస్కూల్ విద్యార్థులకు పాఠశాలలో ఎంఈవోల చేతుల మీదగా బహుమతి ప్రదానం చేసారు. పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మార్షల్ ఆర్ట్స్ విజేతలకు అభినందనలు

విజయనగరం దాసన్నపేట: హైదరాబాదులోని షాద్‌నగర్ కొత్తూరు జిల్లాలో ఈ నెల 25 నుంచి రెండు రోజుల పాటు సాగిన మార్షల్ ఆర్ట్స్ చాంపియన్‌షిప్ పోటీలకు విజయనగరం జిల్లా నుంచి పలు స్కూల్స్‌కి చెందిన క్రీడాకారులు పాల్గొని సత్తా చాటారు. వీరిని ఏటీ చారిటబుల్ ట్రస్టు, జై హనుమాన్ అశ్విని మార్షల్ ఆర్ట్స్ స్పోర్ట్సు, కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నగరంలో నిర్వహించిన కార్యక్రమంలో అభినందించారు.

భగత్‌సింగ్‌కి నివాళి

స్వాతంత్ర్య సమర యోధుడు భగత్‌సింగ్ జయంతి కార్యక్రమాన్ని జిల్లాలోని పలుచోట్ల శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. దేశం కోసం చిన్న వయసులోనే ప్రాణాలర్పించిన ఆయన త్యాగాన్ని గుర్తు చేసుకున్నారు. పలుచోట్ల వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించారు.

(ఆంధ్రజ్యోతి బృందం)



పాలకొండ: వెంకమ్మపేట ఎంపీయూపీ పాఠశాలలో..



బలిజిపేట: పెదపెంకి నేతాజీ గ్రంథాలయంలో..



భామిని: కొత్తూరు భగత్‌సింగ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వైద్య శిబిరం



సాలూరు రూరల్: మీకై మేము స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

బస్సు కోసం పడిగాపులు

- రాత్రి వరకూ రాని బస్సు.. అవస్థలు పడిన విద్యార్థులు



రాత్రి సమయంలో బస్సు కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులు

భామిని: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బస్సుల కోసం పడిగాపులు తప్పడం లేదు. శనివారం సాయంత్రం నాలుగు గంటలకు పాఠశాల విడిచిపెట్టగా విద్యార్థులు సెంటర్‌కు చేరుకున్నారు. బత్తిలిలో వైపు బస్సు లేకపోవడంతో రాత్రి ఏడు గంటల వరకు బస్సుల కోసం ఎదురుచూశారు. సరుబుజ్జిలి వద్ద ఇసుక లారీ కూరుకుపోవడంతో వాహనాలు రాకపోకలకు ఇబ్బంది అని ఆటువైపు నుంచి వచ్చిన వ్యక్తి సమాచారం అందించారు. దీంతో బత్తిలి, కాట్రగడ, గురండి, నులకజోడు గ్రామానికి చెందిన విద్యార్థులు తమ కుటుంబాలకు పలువురు సమాచారం అందించారు. ద్విచక్ర వాహనాల్లో, ఆటోల్లో వెళ్లారు. మరికొంతమంది డబ్బులు లేక బస్సు కోసం ఎదురుచూశారు. రాత్రి 7.45 బస్సు రావడంతో ఎక్కేందుకు ఎగబడ్డారు. నిత్యం బత్తిలి వైపు వెళ్లే విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు.

ఉత్సవ కమిటీలో మరో తొమ్మిదిమంది చేరిక

పాలకొండ: కోటదుర్గమ్మ శరన్నవరాత్రి ఉత్సవాలకు 22 మంది ఉత్సవ కమిటీ సభ్యులను ఎంపిక చేయగా తాజాగా మరో తొమ్మిది మందిని ఎమ్మెల్యే జయకృష్ణ సూచన మేరకు శనివారం ఆ కమిటీలో చేర్చారు. ఈ విషయాన్ని ఆలయ ప్రాంగణంలో పాలకొండ నగర పంచాయతీ చైర్మన్, టీడీపీ నాయకుడు పల్లా కొండలరావు వెల్లడించారు. నూతనంగా కర్నేన యోగిత, కిమిడి కాశిం నాయుడు, గొ ర్రెల వెంకటలక్ష్మి, సారపల్లి సంతోష్, గొర్రెల మన్మథరావు, ఉప్పు పైడిరాజు, పి.సత్యనారాయణ, రుంకు నిర్మల, మండపాక శ్రీధర్‌ను తాజాగా సభ్యులుగా ప్రకటించారు. మొత్తం 31 మంది సభ్యులను కోటదుర్గమ్మ దసరా ఉత్సవ కమిటీ సభ్యులుగా నియమించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు దార్లపూడి లక్ష్మీ ప్రసాదశర్మ, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గంటా సంతోష్‌కుమార్, కోటదుర్గమ్మ ఉత్సవ కమిటీ చైర్మన్ గార దుర్గారావు, నందాన సుధాకర్, కొరికాన గంగునాయుడు, రుద్ర కోటేశ్వరరావు తదితరులున్నారు.

సంపద తయారీపై దృష్టి సారించాలి

గరుగుబిల్లి: పంచాయతీల పరిధిలో చెత్త నుంచి సంపద తయారీపై దృష్టి సారించాలని మండల పంచాయతీ విస్తరణాధికారి ఎల్.గోపాలరావు సూచించారు. మండలంలోని గరుగుబిల్లి, దళాయివలస, ఉద్దవోలు, గొట్టివలస పంచాయతీల పరిధిలోని తయారీ కేంద్రాలను ఆయన శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవలో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి టి.భాస్కరరావు, ఉపాధి క్షేత్ర సహాయకుడు నల్ల సూర్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

విధుల్లోకి చేరిన వైద్యులు

గరుగుబిల్లి: పీహెచ్‌సీ పరిధిలోని వైద్యులు జీవో నెం.85ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గత కొద్ది రోజులుగా సమ్మె నిర్వహించారు. వైద్యుల సమస్యల పరిష్కారానికి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి ఎంటీ కృష్ణబాబులు హామీ ఇవ్వడంతో వారు సమ్మె విరమించారు. ఈ మేరకు శనివారం గరుగుబిల్లి పీహెచ్‌సీలో వైద్యులు కేకే సాగర్‌వర్మ, సంతోష్‌కుమార్ వైద్య సేవలు అందించారు.

దాహం తీర్చండి



నిరసన తెలుపుతున్న మహిళలు

సీతానగరం: మండలంలోని నిడగల్లు గ్రామంలో షికా వీధికి ఇంటింటి కొళాయి ఏర్పాటుచేసిన నాటి నుంచి ఇంతవరకు కూడా సరిగ్గా నీరందకపోవడంతో పలుమార్లు అధికారులకు తెలియజేసినప్పటికీ పట్టించుకోవడం లేదని మహిళలు ఆరోపించారు. ఈసందర్భంగా ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం తాగునీరందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

నియోజకవర్గ స్థాయి వ్యాసరచన పోటీలు

కురుపాం: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో స్వర్ణాంధ్ర-2047లో భాగంగా ఎంఈవో సత్యనారాయణ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి వ్యాసరచన, వక్తృత్వ డిబేట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఐదు మండలాల నుంచి 20 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు ఈనెల 30న బహుమతులు అందజేస్తామని ఎంఈవో తెలిపారు.

కలిసికట్టుగా గోతులు పూడ్చారు



గోతులను పూడ్చుతున్న ఎంవీఐ రమేష్, యువత

బెలగాం: పార్వతీపురం పట్టణాన్ని ఆనుకుని కూనేరు వరకు ఉన్న అంతర్రాష్ట్ర రహదారి (రాయగడ రోడ్డు) గోతలమయంగా తయారయ్యింది. ఈ రహదారిలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ఆర్టీవో ఇన్‌స్పెక్టర్ రమేష్, పార్వతీపురంలోని జగన్నాథపురానికి చెందిన యువత స్పందించి, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి శనివారం ఆ గోతులను పూడ్చారు. నిడగల్లులోని పవన్ క్రషర్‌స్టోన్ సహకారంతో మార్కెట్ యార్డు నుంచి ఆర్టీవో కార్యాలయం వరకు గోతులను పూడ్చామని ఆర్టీవో ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

విద్యుత్‌శాఖ ఏఈగా శ్రీనివాసనాయుడు

గరుగుబిల్లి: మండల విద్యుత్‌శాఖ ఏఈగా బడే శ్రీనివాస నాయుడు శనివారం బాధ్యతలు స్వీకరించారు. జియ్యమ్మవలస మండలం ఏఈగా పనిచేస్తున్న ఈయన బదిలీపై ఇక్కడకు వచ్చా రు. ఇంతవరకు ఏఈగా, జేఈగా ఉన్న బి.శంకరరావు అదనపు బాధ్యతలు నిర్వహించారు.

గణపతి లడ్డూ రూ.లక్ష



లడ్డూ దక్కించుకున్నశంకరరెడ్డి

ఒడిశా

రాయగడ: స్థానిక బుదరాయివలస యూత్ బోయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 21 రోజుల పాటు నిర్వహించిన గణేశ్ ఉత్సవాలు శనివారంతో ముగిశాయి. కాలేజీ రోడ్డులో పూర్తిగా మట్టితో తయారు చేసి ప్రతిష్ఠించిన 34 అడుగుల గణేశ్ విగ్రహాన్ని శనివారం ఉదయం పైపులతో నీటిని వెదజల్లి పూజా మండపంలోనే నిమజ్జనం చేశారు. ఈసందర్భంగా శుక్రవారం రాత్రి వినాయకునికి మహాప్రసాదంగా నివేదించిన లడ్డూను వేలం వేశారు. ఈ వేలంలో స్థానిక ఆంజనేయస్వామి ఆలయ అధ్యక్షుడు శంకరరెడ్డి రూ.లక్షా 11వేలకు లడ్డూను దక్కించుకున్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు

- కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి
- మన ఇళ్లు-మన గౌరవంపై గ్రామాల్లో అవగాహన

జియ్యమ్మవలస: పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. కన్నపుదొరవలస పంచాయతీ కేంద్రంలో ఎంపీపీ బొంగు సురేష్ అధ్యక్షతన శనివారం జరిగిన మన ఇళ్లు - మన గౌరవం కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించి తీరుతామన్నారు. ఒక వేళ ఎవరైనా అడ్డుపెడితే నేరుగా తన వద్దకే వచ్చి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దత్తి లక్ష్మణరావు, టీడీపీ అరకు పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడు డొంకాడ రామకృష్ణ, ఇన్‌చార్జి ఎంపీడీవో కె.రామారా వు, గృహ నిర్మాణశాఖ ఏఈ ఎల్.ఉమామహేశ్వరరావు, కురుపాం నియోజక వర్గ జనసేన అధ్యక్షుడు కద్రక మల్లేశ్వరరావు, టీడీపీ నాయకులు ఎం.సత్యం నాయుడు, జి.శ్రీరామ్మూర్తి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురా లు పల్లి రాజేశ్వరి పాల్గొన్నారు. ● **సీతానగరం:** మండల కేంద్రంలో శనివారం మన ఇళ్లు - మన గౌరవం కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి వి.కరుణాకర్, ఈఈ రత్నకుమార్ మాట్లాడుతూ సంగంలో ఆపేసిన ఇళ్లకు కూడా నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. గృహ నిర్మాణశాఖ ఏఈ జానకీరామ్, సిబ్బంది, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ● **కురుపాం:** గృహాలు మంజూరైన లబ్ధిదారులు సకాలంలో నిర్మాణం పూర్తి చేయాలని ఎంపీడీవో ఎస్.అప్పారావు కోరారు. శనివారం కురుపాం సచివాలయంలో మన ఇళ్లు - మన గౌరవం కార్యక్రమంలో భాగంగా లబ్ధిదా రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నిర్మాణ సామగ్రి అందజేసేం దుకు సహకరిస్తామన్నారు. హౌసింగ్ ఏఈ జి.అచ్చుతమ్మ, తహసీల్దార్ ఎం.రమణమ్మ, కూటమి నాయకులు కోలా రంజిత్ కుమార్, మండల కన్వీనర్ కేవీ కొండయ్య, టీడీపీ నాయకులు జీవి రమణమూర్తి, సుకేష్ చంద్ర పండా, వంశీ పాల్గొన్నారు. ● **సీతంపేట రూరల్:** సీతంపేట ఏజెన్సీలో 2021-22 ఏడాదిలో ఇళ్లు మంజూరై ఇంత వరకు ప్రారంభించని గృహాలను త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి మహమ్మద్ గయాజుద్దీన్ సూచించారు. శనివారం గొయిది సచివాలయం పరిధిలోని మన ఇళ్లు-మన గౌరవం పథకంపై అవగాహన కల్పించారు. ఎంపీడీవో కె.గీతాంజలి, గొయిది, శిలగాం, దారబ పంచాయతీల సర్పంచ్‌లు, హౌసింగ్ ఏఈ వెంకటేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ● **సాలూరు రూరల్:** వచ్చే ఏడాది మార్చి నాటికి పేదల కాలనీలో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని హౌసింగ్ పీడీ జి.కేశవనాయుడు పిలుపుని చ్చారు. మామిడిపల్లిలో పేదల కాలనీలో ఇళ్ల నిర్మాణాలను ఆయన శనివారం పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులతో సమావేశమయ్యారు. ● **మక్కువ:** గత ప్రభుత్వ హయాంలో లబ్ధిదారులకు మంజూరైన ఇంటి నిర్మాణాలను వేగవంతం చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు గుల్ల వేణుగోపాల్ కోరారు. చెముడు గ్రామంలో శనివారం మన ఇళ్లు, మన గౌరవం కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ బొంగు రాజేశ్వరి, ఎంపీటీసీ గోపాల కృష్ణ, మండల గృహ నిర్మాణశాఖ అధికారి సింహాచలం పాల్గొన్నారు. ● **వీరఘట్టం:** విక్రంపురం గ్రామంలో శనివారం మన ఇళ్లు, మన గౌరవం కార్యక్రమం నిర్వహించారు. గృహ నిర్మాణశాఖ ఏఈ వినోద్ మాట్లాడు తూ మండలంలో పీఎంఏవై అర్బన్ 795 గృహాలు, పీఎంఏవై గ్రామీణ పథకం లో 415 గృహాలు మంజూరయ్యాయని, ఇంతవరకు వీటిలో అర్బన్ 137, గ్రామీ ణ పథకాల్లో మంజూరైన గృహాల్లో 86 గృహాలు మాత్రమే పూర్తయ్యా యని, మిగిలిన ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. మార్చి 2025 నాటికి అన్ని గృహా లను పూర్తి చేయాలని లబ్ధిదారులను కోరారు. తహసీల్దార్ సీహెచ్ సత్యనా రాయణ, ఎంపీడీవో వెంకటరమణ, ఆర్‌ఐ లక్ష్మణనాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు ఉదయాన ఉదయ్‌భాస్కర్, మాజీ ఏఎంసీ చైర్మన్ కృష్ణమూర్తి నాయుడు, మాచర్ల అనీల్‌బాబు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ● **గరుగుబిల్లి:** గ్రామాల్లో గృహ నిర్మాణాల పూర్తికి లబ్ధిదారులు చొరవ చూపాలని మండల ప్రత్యేకాధికారి ప్రభాకర్ అన్నారు. శనివారం సన్యాసిరాజుపేటలో మన ఇళ్లు-మన గౌరవం కార్యక్రమం నిర్వహించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ 21 పంచాయతీల్లో 496 ఇళ్లు మంజూరు కాగా, ఇందులో 168 పూర్తికావచ్చాయన్నారు. 328 నిర్మాణాలు పలు దశల్లో ఉన్నాయని చెప్పారు. నిర్మాణాలు డిసెంబరు నెలాఖరుకు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో ఎస్.అర్జునరావు, గృహ నిర్మాణశాఖ ఏఈ వి.అఖిల్, ఎం.భాస్కరరావుతో పాటు పలువురు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



జియ్యమ్మవలస: మాట్లాడుతున్న ఎమ్మెల్యే జగదీశ్వరి

సనాతన ధర్మ రక్షణకు మేము సైతం

- పవన్ దీక్షకు జనసేన నాయకుల సంఘీభావం

బలిజిపేట: సనాతన ధర్మ రక్షణకు ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చేపట్టిన దీక్షకు సంఘీభావంగా బలిజిపేటలో జనసేన నాయకులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ నాయకుడు పాలూరు బాబు ఆధ్వర్యంలో జనసేన నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎం.కుమారస్వామి, జనసేన నాయకులు సోమేశ్వరరావు, స్వామినాయుడు, టిడిపి నాయకులు పోరాడు రామ్మోహన్‌రావు, అప్పారావు, శంభంగి గౌరీశ్వరరావు, దూడి భాస్కరరావు, పాలూరు వెంకట్‌నాయుడు పాల్గొన్నారు.



బలిజిపేటలో జనసైనికుల ర్యాలీ

పశువుల కంటైనర్లు పట్టివేత

పాచిపెంట: అక్రమంగా పశువులను తరలిస్తున్న మూడు కంటైనర్లను శనివారం స్థానిక పోలీసులు పట్టుకున్నారు. పి.కోనవలస చెక్‌పోస్టు వద్ద పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా ఒడిశా నుంచి ఆంధ్రాకు పశువులను తరలిస్తున్న కంటైనర్లు పట్టుబడ్డాయని ఎస్‌ఐ వెంకటసురేష్ తెలిపారు. ఈ పశువులను గోశాలకు తరలించామని చెప్పారు. మూడు కంటైనర్లను సీజ్ చేసి, కేసు నమోదు చేశామని ఆయన తెలిపారు.

జీవో117 రద్దు నిర్ణయంపై హర్షం

పార్వతీపురం, ఆంధ్రజ్యోతి: జీవో నెం.117ను రద్దు చేసేందుకు విద్యా శాఖ మంత్రి లోకేశ్ నిర్ణయం తీసుకోవడం పట్ల పీఆర్టీయూ అసోసియేట్ అధ్యక్షుడు అమరపు సూర్యనారాయణ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాలేటి తవిటినా యుడు, కాగాన విజయ్ హర్షం వ్యక్తం చేశారు. బదిలీలు, పదోన్నతుల కోసం కొత్తగా చట్టాన్ని తీసుకొచ్చి అమలు చేస్తాననడం కూడా ఆనందదాయకం అన్నారు. అయితే చట్టం చేసే ముందు విద్యావేత్తలతోనూ, సంఘాలతోనూ, శాసనమండలి సభ్యులతోనూ చర్చించి వారి అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకోవాలని కోరారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

మక్కువ: పౌష్టికాహారంతోనే ఆరోగ్యం సాధ్యమవుతుందని పాచిపెంట ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో అనంతలక్ష్మి అన్నారు. ఎస్‌ఆర్‌పురంలో శనివారం పోషకాహార మాసోత్సవాలను నిర్వహించారు. గ్రామ వీధుల్లో ర్యాలీ చేశారు. సర్పంచ్ కృష్ణమూర్తి, సూపర్‌వైజర్ లీలావతి, రాజ శ్రీ, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్టీ కాలనీలో మురుగు కాలువ నిర్మించాలి

జియ్యమ్మవలస: గడసింగపురం గ్రామంలోగల ఎస్టీ కాలనీకి మురుగు కాలువ నిర్మించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొల్లి గంగునాయుడు డిమాండ్ చేశారు. గడసింగుపురం ఎస్టీ కాలనీలో నిలిచిపోయిన మురుగు నీటిని ఆయన శనివారం పరిశీలించారు. వెంటనే కాలువ నిర్మించి మురుగు నీరు వెళ్లేలా చూడాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు జి.రాజు ఉన్నారు.

సీఎం సహాయ నిధి అందజేత

గుమ్మలక్ష్మీపురం/ కొమరాడ: కొమరాడ మండలం విక్రంపురం గ్రామానికి చెందిన సంకిలి ఉదయ్‌కుమార్ అనే వ్యక్తి అనారోగ్యం కారణంగా నడవలేని స్థితిలో ఉన్నట్టు కూటమి నాయకులు ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఆమె సీఎం సహాయనిధికి సిఫారసు చేయడంతో రూ.4లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు శనివారం గుమ్మలక్ష్మీపురంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారుడికి ఆమె చెక్కును అందించారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కద్రక మల్లేశ్వరరావు, అరకు పార్లమెంట్ రైతు అధ్యక్షుడు దేవకోటి వెంకటనాయుడు, ఎంపీటీసీ త్రినాథ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

బలిజిపేట: పదో తరగతి విద్యార్థులందరూ శతశాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంఈవో సామల సింహాచలం సూచించారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలను ఆయన శనివారం సందర్శించారు. ఆంగ్లం సబ్జెక్టులో పదో తరగతి విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. నోట్ పుస్తకాలు పరిశీలించారు.

క్లుప్తంగా..

సీతంపేట ఎస్‌ఐగా అమ్మన్నరావు

సీతంపేట రూరల్: సీతంపేట ఎస్‌ఐగా అమ్మన్నరావు బాధ్యతలు చేపట్టనున్నారు. సీతంపేట ఎస్‌ఐగా ఇంతవరకు విధులు నిర్వహించిన జగదీష్‌నాయుడును సాలూరు టౌన్ ఎస్‌ఐ-2గా బదిలీ చేశారు. ఆయన స్థానంలో వీఆర్‌లో ఉన్న అమ్మన్నరావును సీతంపేట ఎస్‌ఐగా నియమిస్తూ ఎస్పీ కార్యాలయం నుంచి శనివారం ఆదేశాలు జారీ అయ్యాయి.

బిటివాడలో చోరీ

వీరఘట్టం: బిటివాడ గ్రామంలో బమ్మిడిముక్కల చంద్రకళ ఇంట్లో చోరీ జరిగింది. ఆమె వారం రోజుల కిందట వేరే గ్రామానికి వెళ్లి తిరిగి శనివారం తన ఇంటికి వచ్చేసరికి ఇంట్లో ఉండే ఆరున్నర తులాల బంగారం, 37 తులాల వెండి అదృశ్యమయ్యాయి. దీంతో ఆమె స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ కళానిధి తెలిపారు.

వరద బాధితులకు విరాళం

కురుపాం: విజయవాడ వరద బాధితులకు కురుపాం వైరచర్ల కిషోర్ చంద్రదేవ్ డిగ్రీ కళాశాల యాజమాన్యం, విద్యార్థులు రూ.51వేలు విరాళం ఇచ్చారు. ఈ చెక్కును విశాఖ ఆంధ్రయూనిర్శిటీ పీఠాధిపతి టీవీ కృష్ణకు శనివారం అందజేశారు. ప్రిన్సిపాల్ వి.గురువులు, వైస్ ప్రిన్సిపాల్ మహేంద్ర పాల్గొన్నారు.

24న మున్సిపల్ ఉపాధ్యాయుల ధర్నా

సాలూరు రూరల్: మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలపై వచ్చే నెల 24 రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం ఎదుట పోరాటం చేయనున్నట్టు యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహన్, జిల్లా అధ్యక్షుడు టి.రమేష్ అల్టిమేటమిచ్చారు. ఈ మేరకు శనివారం సాలూరులో పోస్టర్‌ను ఆవిష్కరించారు. అక్టోబరు 2న సత్యాగ్రహ దీక్షలు, 17న డీఈవో కార్యాలయం వద్ద, 24 డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం వద్ద పోరాటం చేస్తామన్నారు.

హామీలు అమలు చేయలేక లడ్డూపై రాజకీయం

కురుపాం: కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేక తిరుపతి లడ్డూపై రాజకీయం చేస్తూ మత విధ్వంసాలు సృష్టిస్తోందని మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్పశ్రీవాణి ఆరోపించారు. చంద్రబాబు మనస్సు మారి ప్రజలకు మంచి చేయాలని కోరుతూ శనివారం స్థానిక కస్పాగదబవలస శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఎంపీపీ శెట్టి పద్మావతి, జడ్పీటీసీ గొర్లి సుజాత, సర్పంచ్ సుజాత తదితరులు పాల్గొన్నారు. ● **సాలూరు రూరల్:** తిరుమల లడ్డూ వివాదాన్ని సీబీఐతో పాటు సుప్రీంకోర్టు జడ్జి పర్యవేక్షణలో విచారణ జరిపి నిగ్గు తేల్చాలని మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర డిమాండ్ చేశారు. ఆయన శనివారం కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రాయశ్చిత పూజలను చేయించారు. ● **పాలకొండ:** తిరుమల లడ్డూ అంశంలో రాజకీయ దురుద్దేశంతోనే చంద్రబాబు అసత్య ప్రచారాలకు తెరలేపారని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, మాజీ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. తిరుమల లడ్డూ పవిత్రతను అపవిత్రం చేసిన క్రమంలో చంద్రబాబు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేయాలని పట్టణంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైసీపీ నాయకులు పాల్గొన్నారు. ● **బెలగాం:** తిరుపతి లడ్డూపై చంద్రబాబు, ఎన్డీఏ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని వైసీపీ జిల్లా అధ్యక్షుడు పరీక్షత్ రాజు, మాజీ ఎమ్మెల్యే జోగారావు అన్నారు. శనివారం వారు బెలగాంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేశారు.

డిగ్రీ కళాశాలలో స్వచ్ఛతాహీ సేవ

పాలకొండ: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్-1, 2 ఆధ్వర్యంలో వైస్ ప్రిన్సిపాల్ బి.జయమణి ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో చెత్తాచెదారాలను తొలగించారు. విద్యార్థులతో ర్యాలీ చేశారు. ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ బి.రాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

రోజువారీ రూ.లక్ష వసూలు చేయాలి

సాలూరు రూరల్: మున్సిపాల్టీ పరిధిలో ఆస్తి, ఇతర పన్నులు ఈనెల 30 నుంచి రోజుకు కనీసం లక్ష రూపాయలను కచ్చితంగా వసూలు చేయాల్సిందేనని మున్సిపల్ కమిషనర్ సీహెచ్.సత్యనారాయణ ఆదేశించారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ రెవెన్యూ సిబ్బంది పన్నుల వసూలులో తాత్సారం చేయవద్దన్నారు. ఈ సమావేశంలో డీఈఈ శ్రీరామమూర్తి, ఏఈఎల్, సూరినాయుడు, మేనేజర్ రాఘవాచార్యులు, ఆర్వో ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యమత్యంతో గ్రామాభివృద్ధి

పార్వతీపురం రూరల్: పార్టీలకు అతీతంగా గ్రామాల్లో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ములగ సర్పంచ్ మడక కృష్ణవేణి అన్నారు. శనివారం గ్రామంలో చెత్త నుంచి సంపద సేకరించే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రెడ్డి చిన్ననాయకుడు, మాజీ సర్పంచ్ మడక విశ్వనాథం పాల్గొన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాలకు ముహూర్తపు రాట

పార్వతీపురంటౌన్: దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాలకు జిల్లా కేంద్రంలోని పలుచోట్ల ముహూర్తపు రాట కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఉదయం బైపాస్ వీధి, రెడ్డి వీధి ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ముహూర్తపు రాట వేశారు. వచ్చేనెల 3వ తేదీ ఉదయం అఖండ దీపారాధన, గణపతి పూజతో శరన్నవరాత్రులు ప్రారంభమవుతాయని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

చట్టాలపై అవగాహన అవసరం

కురుపాం: విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగిఉండాలని పాలకొండ డీఎస్పీ రాంబాబు అన్నారు. శనివారం స్థానిక ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ పాల్గొని.. పోక్సో, సైబర్ నేరాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ చిన్నారావు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.